వాయుగండం



రేపటి వరకూ వర్షాలు

- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో జిల్లాలో బుధవారం మధ్యాహ్నం నుంచి ముసురు వాతావరణం నెలకొంది. తీరంలో అలలు ... మిగతా 8వ పేజీలో



విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు. చిత్రంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు ఉన్నారు

ముఖ్యమంత్రికి ఆత్మీయ స్వాగతం

గోపాలపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా పర్యటన నిమిత్తం బుధ వారం విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విమానాశ్రయంలో కూటమి నేతలు, అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 11 గంటలకు విశాఖ చేరుకున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, సీఎంవో కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి, తదితరులు ముఖ్యమంత్రికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం 11.30 గంటలకు ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరి విజయనగరం జిల్లాకు వెళ్లారు.

తీరం కోత నివారణకు రూ.222.22 కోట్లు

నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ గ్రీన్‌సిగ్నల్

- 90 శాతం కేంద్రం విడుదల
- ఆర్కే బీచ్ సహా పలుచోట్ల కోత నియంత్రణకు చర్యలు



కోతకు గురైన తీరం

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సముద్ర తీరం కోతకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన నిర్మాణాల కోసం కేంద్రం రూ.222.22 కోట్లు విడుదల చేసింది. నగరంలో కురుసుర సబ్‌మెరైన్, నోవాటెల్ హోటల్ ఎదురుగా గల గోకుల్ పార్కు, మంగమారిపేట, భీమిలి తదితర ప్రాంతాల్లో తీరం భారీగా కోతకు గురవుతోంది. కోత నివారణకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకునే అవకాశం ఉందని వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీలు కలిసి ఒక ప్రణాళిక రూపొందించాయి. ఇదే పథకం కింద కాకినాడ జిల్లాలోని ఉప్పాడ బీచ్ పరిరక్షణకు నిధులు వచ్చాయని, అదేవిధంగా విశాఖకు కూడా వచ్చే అవకాశం ఉందని కమిషనర్లు...ఎంపీ శ్రీభరత్‌కు వివరించడంతో ఆయన ఢిల్లీలో పెద్దలతో మాట్లాడారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో సముద్ర తీరాన్ని రక్షించుకోవలసి ఉందని చెప్పడంతో 'అర్బన్ ఫ్లడ్ ... మిగతా 8వ పేజీలో



శ్రీమహాలక్ష్మిగా కనకమహాలక్ష్మి

బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారు బుధవారం శ్రీమహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం విజయదశమి పర్వదినం కావడంతో కనకమహాలక్ష్మి అమ్మవారు స్వర్ణ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు

సింహాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలు బుధవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులను శోభాయమానంగా అలంకరించి వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు జరిపారు. అంతకుముందు సహస్ర తులసీ దళార్చన నిర్వహించారు. భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

సకల కార్యసిద్ధికి శమీ పూజ

అప్పన్న పూదోటలో నేడు నిర్వహణ


పూదోటలోని శమీవృక్షం

సింహాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దసరా సందర్భంగా సకల కార్యసిద్ధిని కాంక్షిస్తూ వైష్ణవ దేవాలయాల్లో శమీ పూజ (జమ్మి పూజ) చేయడం సంప్రదాయం. సింహాచలం వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం శమీ పూజకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శమీవృక్షం లేదా జమ్మిచెట్టు వృక్షశాస్త్రం ప్రకారం ఫాబేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం ప్రోసోపిస్ సైసిజెరా. వాడుక భాషలో 'అరణి అని పిలుస్తారు. అనాదిగా ఈ చెట్టు పూజనీయమైంది. వేలాడే శాఖలతో ముళ్లున్న మధ్య రకం వృక్షం. పత్రాలు సన్నగా దీర్ఘవృత్తాకారంగా గురు అగ్రంతో ద్విపిచ్ఛాకార సంయుక్త పత్రాలు కలిగి ఉంటుంది. దేవదానవులు అమృతం కోసం పాల సముద్రాన్ని మదించే సమయంలో శమీ వృక్షం (జమ్మ చెట్టు) ఉద్భవించిందని పురాణేతిహాసం. హిందూ సంప్రదాయం మేరకు చేసే హోమాలకు రెండు దారువులను (కర్రలను) ఒకదానితో ఒకటి రాపిడి చేయడం అగ్నిని జ్వలింపజేస్తారు. ఇవి శమీవృక్షానివి కావడం విశేషం. ఆయుర్వేదం ప్రకారం శమీపత్రాల ఉల్లేఖనం దుర్వాసనను పోగొడుతుంది. కుష్ఠు, అవాంఛిత రోమాల నివారణకు ఈ ఆకులు ఉపయోగిస్తారు. ఆకుల పసరు పుండ్లున్నచోట రాస్తే నశిస్తాయి. ఆయుర్వేద మందుల్లో ఆకులు, పువ్వులు, విత్తనాలు, చెట్టు బెరడు వాడుతారు. అతిసార తగ్గడానికి వీటి ఆకులు, బెరడు ఉపయోగపడతాయి.

ఈనెలలో జరిగే ఉత్సవాలు

వరాహలక్ష్మీనృసింహస్వామి దేవళంలో ఈనెలలో పలు పక్ష, మాస, వార్షిక ఆధ్యాత్మిక ఉత్సవాలు జరగనున్నాయి. 2న ఉదయం స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం కొండ దిగువన పూదోటలో శమీ పూజోత్సవం, రాత్రి అశ్వ వాహనంపై కొండ దిగువ మాడవీధుల్లో తిరువీధి, 3న శ్రావణ నక్షత్రం సందర్భంగా కొండదిగువ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో సుదర్శన హవనం, 6న స్వామివారి మాస తిరునక్షత్రం పూజలు, 7న పూర్ణిమ సందర్భంగా సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి, 11న రోహిణీ నక్షత్రం పురస్కరించుకుని మాధవధారలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అష్టాక్షరీ మంత్ర హవనం, 14న పునర్వసు నక్షత్రం సందర్భంగా సింహగిరిపై ఉన్న సీతారామస్వామి సన్నిధానంలో సంక్షిప్త రామాయణ హవనం జరుగుతాయని చెప్పారు. 17న బహుళ ఏకాదశి సందర్భంగా మాడవీధుల్లో తిరువీధి, 20న నరక చతుర్దశి, రాత్రి ధూపాంతర గ్రామ తిరువీధి, 21న దీపావళి అమావాస్య, గ్రామ బలిహరణం, ఆకాశ దీపారాధన ప్రారంభం, గ్రామ తిరువీధి, 22న స్వామివారి ఆవిర్భావ నక్షత్రం సందర్భంగా స్వాతి నక్షత్ర హవనం, తదితర పలు ఆధ్యాత్మిక ఉత్సవాలు జరగనున్నాయి.

అర్హులందరికీ పింఛన్లు : ఎమ్మెల్యే గంటా


లబ్ధిదారునికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సాగర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 8వ వార్డులోని సాగర్ నగర్‌లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లబ్ధిదారులకు బుధవారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్- 1లోని 5,6,7,8 వార్డుల్లో 12,358 మంది లబ్ధిదారులకు రూ. 5.48 కోట్ల పింఛన్లు ఇచ్చామని చెప్పారు. ఒక్క 8వ వార్డులోనే 2369 మందికి రూ. 1.07 కోట్లు అందజేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ. 2750 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి, జనసేన అధ్యక్షుడు శాఖరి శ్రీనివాస్, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, సారిపల్లి శ్రీను, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : భీమిలి జోన్‌లో సామాజిక పింఛన్లను 92. 94 శాతం బట్వాడా చేశారు. బుధవారం ఉదయం 6.30 నిమిషాల నుంచి జడ్సీ ఒమ్మి అయ్యప్పనాయుడు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. జోన్ వన్‌లో మొత్తం పింఛన్‌దారులు 8558 మంది ఉండగా వారికి ప్రతి నెలా రూ.3,70,59,500 కోట్ల పంపిణీ చేస్తున్నారు. బుధవారం 7954 మందికి రూ. 3,42,52500 కోట్ల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఏపీడీ దొర, జోనల్ కార్యాలయం, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. మూడో వార్డులోని బోయవీధి, ఎగువపేట, గొల్లవీధి, గొల్లలపాలెం, రెల్లివీధి ప్రాంతాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో న్యూరో మాడ్యులేషన్ సెంటర్ ప్రారంభం

ఎండాడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మానసిక రోగుల చికిత్స కోసం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) సైకియాట్రీ విభాగంలో ఏర్పాటు చేసిన న్యూరో మాడ్యులేషన్ సెంటర్‌ను జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. గీతాంజలి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక రోగం నేటి తరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అన్నారు. న్యూరో మాడ్యులేషన్ సెంటర్ ద్వారా మానసిక రుగ్మతలను నయం చేయవచ్చునని చెప్పారు.

శిల్పారామంలో దసరా సంబరాలు

మధురవాడ,అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) :శిల్పారామంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం నగరానికి చెందిన మీనాక్షి డ్యాన్స్ అకాడమీ కళాకారులు పలు జానపద గీతాలకు నృత్యాలు చేశారు. కళాకారులు బిందుశ్రీ, యోగిని, కుసుమ, సంకీర్తన, ప్రత్యూష నృత్య ప్రదర్శన సభికులను అలరించింది.

తీరం కోత నివారణకు రూ.222.22 కోట్లు

... 7వ పేజీ తరువాయి

మిటిగేషన్ ప్రోగ్రామ్-ఫేజ్ 2 కింద రూ.222.22 కోట్లు ఇవ్వడానికి అంగీకరిస్తూ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధుల్లో 90 శాతం అంటే రూ.200 కోట్లు కేంద్రం ఇస్తుంది. మిగిలిన పది శాతం అంటే రూ.22.22 కోట్లు రాష్ట్రం ఇస్తుంది. అనేక ప్రయత్నాల మీదట నిధులు విడుదల కావడంతో వాటిని సద్వినియోగం చేస్తామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ నిధులతో పెదజాలరిపేట, మంగమారిపేట, భీమిలి ప్రాంతాల్లో సముద్రపు గోడలు నిర్మిస్తారు. అదేవిధంగా ఆర్‌కే బీచ్‌లో రిటెన్షన్ గోడ నిర్మిస్తారు. గోకుల్ పార్క్ వద్ద గ్రోయిన్ నిర్మిస్తారు. రుషికొండ, చేపలుప్పాడ, తదితర ప్రాంతాల్లో ఇసుక మేటలు పునరుద్ధరిస్తారు. ఇవన్నీ కేంద్రానికి ప్రతిపాదించిన వాటిలో ఉన్నాయి.

వాయుగండం

... 7వ పేజీ తరువాయి

ఉధృతంగా ఎగిసిపడుతున్నాయి. మూడు ఓడరేవుల్లోనూ మూడో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. బుధవారం రాత్రి నుంచి వర్షాలు పెరుగుతాయని, శుక్రవారం వరకూ అనేక చోట్ల, అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తుఫాన్ హెచ్చరిక కేంద్రం తెలిపింది.కలెక్టరేట్‌తో పాటు విశాఖపట్నం, భీమిలి ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీశంకర్ తెలిపారు. కలెక్టరేట్‌లో 0891-2590100, 0891-2590102, విశాఖ ఆర్డీవో కార్యాలయంలో 8500834958, భీమిలి ఆర్డీవో కార్యాలయంలో 8074425598 ఫోన్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.

ప్రజారోగ్య సిబ్బందికి సన్మానం


సన్మానగ్రహీలతో జడ్సీ అయ్యప్పనాయుడు, గంటా నూకరాజు

భీమునిపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మూడో వార్డు రెల్లివీధి పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ్సీ అయ్యప్పనాయుడు, శానిటరీ సూపర్‌వైజర్ మహాలక్ష్మినాయుడు పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. తొలుత అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రేగాని రవి, సచివాలయం పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో కర్ణాటక హైకోర్టు జడ్జి


న్యాయమూర్తికి స్వామివారి ఇస్తున్న ఏఈఓ తిరుమలేశ్వరరావు

సింహాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి. సుధ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. వారికి ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు పూర్తి అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న న్యాయమూర్తి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజల తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను, ప్రసాదాలను అందజేశారు.


ఎండాడలో దుర్గాదేవి


మహాకాళీ అలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు


మానం ఆంజనేయనగర్‌లో మహిషాసురమర్దినిగా అమ్మవారు


50 రకాల పిండి వంటకాలతో దుర్గమ్మకు నివేదన

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ దర్శనం

ఎండాడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని ఎండాడలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు మహాకాళీ అలంకరణలో భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. ఈ సంద ర్భంగా జిల్లేడు, మందారు పువ్వులతో అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 56 రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆవరణలో ఉన్న రాజరాజేశ్వరీదేవి ఆలయంలో కూడా అమ్మవారు మహాకాళీ అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. 9వ వార్డులోని జోడుగుళ్లపాలెం తీరంలో దుర్గా బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాప్‌రుద్ర ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుబ్బరాజు, రాంబాబు, నూకరాజు, వేంపాడ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడలో..

మధురవాడ : మానం ఆంజనేయనగర్‌లోని లలిత త్రిపుర సుందరీదేవి సమేత మహాకామేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు.నవమి తిథి పురస్కరించుకుని అమ్మవారిని నీలం రంగు పట్టు చీరతో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. కాగా గత తొమ్మిది రోజులుగా మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలో సమర్పించిన గాజులను ఆలయ నిర్వాహకులు అమ్మవారి ప్రసాదంగా తిరిగి భక్తులకే పంపిణీ చేశారు.


బేడా మండపంలో అమ్మవార్ల తిరువీధి ఉత్సవం

బేడా మండపంలో అమ్మవార్ల తిరువీధి

సింహాచలం : సింహగిరిపై జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వైభవంగా జరిపారు. సువర్ణ, చతుర్భుజి తాయార్లు ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి పల్లకిలో ఉంచారు. ఆలయ విద్వాంసుల నాదస్వర ఆలాపనలు, పండితుల వేదమంత్రోచ్చారణలు నడుమ బేడా మండపంలో తిరువీధి జరిపారు.

పట్టాభిషేకం

- టీటీడీ లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా పట్టాభి ప్రమాణ స్వీకారం
- హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీకృష్ణ


వెంకన్న ఆలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడితో పట్టాభి కుటుంబ సభ్యులు

సాగర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా చోడే వెంకటపట్టాభిరామ్ బుధవారం రుషికొండ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ఎంపీ ఎం. శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, నేతలు సీతంరాజు సుధాకర్, దువ్వాడ రామారావు, 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వెంకటపట్టాభిరామ్‌కు సముచిత గౌరవం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికైనా తగిన గుర్తింపు ఇచ్చినందుకు టీడీపీ అధినేత, స్థానిక నేతలను అభినందిస్తున్నానన్నారు. టీడీపీ హయాంలోనే 2017లో రుషికొండ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ప్రతిపాదన రూపుదాల్చడం,అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ ఆలయాన్ని తామే తెచ్చామని వైసీపీ చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అనంతరం వెంకటపట్టాభిరామ్ మాట్లాడుతూ మహత్తర బాధ్యతను అప్పగించారన్నారు. పెద్దల ఆశీస్సులు, గురువు అయ్యన్నపాత్రుడు, సోదరుడు వెలగపూడి రామకృష్ణబాబు, ఎంపీ భరత్ ఇతర నేతల సమక్షంలో ప్రమాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ ఆవిర్భావంలో తనకూ చిన్న పాత్ర ఉండడం ఆనందమన్నారు. అందరి సహకారంతో మరిన్ని దైవ కార్యక్రమాలను రూపొందించేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాభిని అభిమానులు, స్నేహితులు, టీడీపీ నేతలు సత్కరించారు.

ఇకపై రోజుకు 19 వేల టన్నుల ఉత్పత్తి

ఆదేశాలు జారీ చేసిన ఉక్కు యాజమాన్యం

విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి : విశాఖపట్నం స్టీల్ ప్లాంటు యాజమాన్యం అక్టోబరు ప్రారంభం నుంచి రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. ఈస్థాయిలో ఉత్పత్తి చేసినప్పుడే నష్టాలను అధిగమించి, లాభాల బాట పడతామని ఉద్యోగులకు చెబుతోంది. అలాగైతేనే సకాలంలో జీతాలు ఇవ్వగలుగుతామని పేర్కొంటోంది. ఇటీవల రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో నిర్వహణ లోపాల వల్ల ముడి పదార్థాలు సరిగ్గా అందక ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. సెప్టెంబరులో ఒక్కోరోజు పది వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో యాజమాన్యం ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించిందని చెబుతున్నారు. ప్లాంటులో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే 21 వేల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అయితే కొన్నాళ్లుగా ముడి పదార్థాల సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆశించిన ఉత్పత్తి జరగడం లేదు. వర్షాలు కురిస్తే ఎన్ఎండీసీ నుంచి ఐరన్ ఓర్‌తో వచ్చే రైళ్ల సంఖ్య తగ్గిపోతోంది. అదే సమయంలో రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో కన్వేయర్లకు అడ్డంకులు ఏర్పడడం వల్ల ట్రక్కులతో మెటీరియల్ సరఫరా చేయాల్సి వస్తోంది. దీంతో ఉత్పత్తి తగ్గుతోంది. ముడి పదార్థాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, అవసరమైన నిర్వహణ పనులు చేపడితే అంతకుమించి ఉత్పత్తి సాధిస్తామని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. అందుకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాయి.

ఇంకా తగ్గనున్న ఉద్యోగుల సంఖ్య

విశాఖ స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి సామర్థ్యానికి మించి ఉద్యోగులు ఉన్నారని ఢిల్లీలోని ఉక్కు మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఇప్పటికే ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గించేసింది. వీఆర్‌ఎస్ ద్వారా 2,300 మందిని ఇంటికి పంపించారు. ప్రస్తుతం ప్లాంటులో ఎగ్జిక్యూటివ్‌లు 2,887 మంది, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 6,652 మంది కలిపి మొత్తం 9,539 మంది ఉన్నారు. ఆ సంఖ్య కూడా ఇంకా తగ్గించాల్సి ఉందని ఇటీవల కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పడం గమనార్హం. ఇదిలావుండగా ఈ ఏడాది సెప్టెంబరు నెలలో సుమారు 3.61 లక్షల టన్నుల స్టీల్‌ను విక్రయించారు. దీని విలువ రూ.1,840 కోట్లు. పాత బకాయిలు అన్నీ కలుపుకోగా రూ.2,100 కోట్లు వసూలయ్యాయని సమాచారం. రెండు వారాల క్రితం స్టీల్ ప్లాంటును సందర్శించిన ఉక్కు శాఖ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ అక్టోబరు నుంచి ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు యాజమాన్యం జీతాలు విడుదల చేస్తుందని ఉద్యోగ వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.


ర్యాలీలో పాల్గొన్న వ్యవసాయాధికారులు, రైతులు

మద్దిలో జీఎస్టీపై అవగాహన ర్యాలీ

పద్మనాభం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్ది గ్రామంలో వ్యవసాయాధికారులు రైతులకు జీఎస్టీపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబుల్లో చేసిన మార్పుల గురించి వివరించారు. వ్యవసాయ పరికరాలపై 18 నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గిందన్నారు. బిందు, తుంపర్ల సేద్యం పరికరాలతో పాటు ట్రాక్టర్లపై కూడా జీఎస్టీ తగ్గిందని చెప్పారు. అనంతరం పద్మనాభం వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ జేడీ డాక్టర్ బి. శంకరరావు, వ్యవసాయ శాఖ ఏడీ విజయప్రసాద్, ఎంపీడీఓ కె. రూపేష్, ఏఓ చలం, పశువైద్యాధికారి అనూష, టీడీపీ నాయకులు కోరాడ రమణ, కాళ్ల నగేశ్ కుమార్, కె. శ్రీనివాసరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

AJC CLASSIFIEDS

EDUCATION

» Join BSc AI / CSc over 60%, Maths in 10+2 get 5000 Fee dis, Join M.Com / MA Eng / MSW by 6/10, 3000 Fee dis, **9177408565**
AJG-248895

FLAT FOR SALE

» 2BHK 1000sft & 3BHK 1260sft, Near Police Station to Pendurthi Centre, Zudio, Style Union Backside, Brundavan Garden, VSKP.. Ph : **8886216096, 9393108858**
AJV_14416

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నష్టపోయిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

మేయర్, జీవీఎంసీ కమిషనర్ విజయదశమి శుభాకాంక్షలు

వెంకోజీపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ నగర ప్రజలకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నగర ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించాలని, అందరి జీవితాలలో ఆనంద వెలుగులు నింపాలని, జగన్మాత అయిన దుర్గమ్మ క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలను ప్రజలందరికీ ప్రసాదించాలని కోరుకున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

డీఐఈవోగా ఉమారాణి బాధ్యతల స్వీకారం



బాధ్యతలు స్వీకరించిన ఉమారాణి

మద్దిలపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి (ఎఫ్ఏసీ)గా బుధవారం పి.ఉమారాణి పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, జిల్లా ఇంటర్ బోర్డు కార్యాలయం సిబ్బంది ఆమెకు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఉమారాణి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో వచ్చే ఏడాది నిర్వహించే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఇప్పటి నుంచే కళాశాల్లో ప్రణాళికబద్ధంగా బోధన నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో డొక్క సీతమ్మ పథకం కింద మధ్యాహ్నం భోజనం విద్యార్థులందరూ వినియోగించుకునేలా చూస్తామన్నారు. విద్యార్థులకు భోజనం సదుపాయం ఉన్నందున రెండోపూట కూడా గైర్హాజరు కాకుండా తరగతుల్లో ఉంటారని, దీనివల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెన ప్రారంభోత్సవం వాయిదా

మల్కాపురం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెన ప్రారంభోత్సవాన్ని ఈనెల 10వ తేదీకి వాయిదా పడింది. దసరా రోజున ఈ వంతెన ప్రారంభించి ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇస్తామని అధికారులు ప్రకటన చేశారు. కానీ వివిధ కారణాల వల్ల ఈ ప్రారంభోత్సవం వాయిదా వేసినట్టు తెలిపారు. 2024 ఆగస్టు 1న వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. 2025 జూన్‌కు పూర్తి చేయాలి కానీ వివిధ కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. కాంట్రాక్టర్, పోర్టు అధికారుల నిర్లక్ష్యం వల్లే వంతెన నిర్మాణం ఆలస్యమైందని పలువురు విమర్శిస్తున్నారు.

సినిమా గైడ్

● **కాంతార** : మెలోడి, శరత్, శ్రీరామా, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2(104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

● **ఓజీ** : శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, , లీలామహల్, కిన్నెర, కామేశ్వరి, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)

● **మిరాయి**: లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఘాటీ** : ముక్తాస్, (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 20, వంకాయలు (తెలుపు) 36, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 32, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 36, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 72, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 50, దోస కాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 32, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 32, కంద 40, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనస పొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 70, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	125
లైవ్ ధర	140
విత్ స్కిన్	250
స్కిన్‌లెస్	260

ఆరిలోవ రైతుబజార్ ప్రారంభం

» 3000 చదరపు గజాల విస్తీర్ణంలో 43 స్టాళ్లు, రెండురెస్ట్ రూంలు, 250 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంటు ఏర్పాటు

ఆరిలోవ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సంయుక్తంగా బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ రైతుబజార్‌ను తోటగరువు వద్ద రూ. 80 లక్షల రూపాయలు మార్కెటింగ్‌నిధులతో నిర్మించారు. 3000 చదరపు గజాల విస్తీర్ణంలో 43 స్టాళ్లు, రెండురెస్ట్ రూంలు, 250 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంటుతో నిర్మించినట్టు ఎస్టేట్ అధికారి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చినగదిలి రూరల్ మండల తహసీల్దార్ పాల్ కిరణ్ 10, 13 వార్డుల కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, కెల్ల సునీత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, బీజేపీ మెడికల్ కన్వీనర్ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, నేతలు గాడి సత్యం, రాగతి అచ్యుతరావు, ఒమ్మి పోలారావు, ధర్మారావు, మజ్జి రమణి, కాకి గంగరాజు, బుడుమూరు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాంతలో రైతు బజార్ ఏర్పాటు చేయడంతో పరిసర ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేసారు. ఇక్కడ వారంతా ఇప్పటి వరకూ ఎంవీపీ, సీతమ్మధార రైతుబజార్లకు వెళ్లాల్సి వచ్చేది. ఇందుకోసం రెండు బస్సులు మారాల్సి వచ్చేది. ఇప్పుడు తోటగరువు వద్ద రైతు బజార్ ఏర్పాటుతో ఆ బాధలు తప్పనున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటు పైనాపిల్ కాలనీ నుంచి అటు విశాలాక్షినగర్ వాసులకు ఈ రైతుబజార్ అందుబాటులో ఉంటుందని అంటున్నారు.



ఆరిలోవ రైతుబజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, జేసీ మయూర్‌అశోక్, పాల్గొన్న 10, 13 వార్డుల కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, కెల్ల సునీత తదితరులు

2, 3 తేదీల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఖాదీ సంత

పెదవాల్తేరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ అధ్వర్యంలో బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాలు ఎదురుగా అక్టోబరు 2, 3 తేదీల్లో ఖాదీ సంత నిర్వహించనున్నట్టు ఆ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్ రాజు పేర్కొన్నారు. బుధవారం నగర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ 'ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ' నినాదంతో స్వదేశీ వస్తువుల తయారీదారులను ప్రోత్సహించే ఉద్దేశంతో చేనేత, హస్తకళల సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ సవరణ విధానం వల్ల లభిస్తున్న ప్రయోజనాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి ఎస్వీఎస్ ప్రకాశ్‌రెడ్డి, బీజేపీ విశాఖ జిల్లా మీడియా ఇన్‌చార్జి టి. కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పరశురామ్‌రాజు, నాగేంద్ర తదితరులు

'పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి'

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం అధికారులు, సిబ్బంది రోజులో గంట కేటాయించాలని సూచించారు. ఆర్టీసీ, హెచ్‌పీసీఎల్ బుధవారం ద్వారకాబస్‌స్టేషన్‌లో స్వచ్ఛభారత్ నిర్వహించాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, కార్యాలయాల్లో ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నామన్నారు. అనంతరం పరిశుభ్రతా నియమాలు పాటిస్తామంటూ ప్రతిజ్ఞచేశారు. ప్రయాణికులకు కాటన్ సంచులను పంపిణీ చేశారు. హెచ్‌పీసీఎల్ డైరెక్టర్ రామకృష్ణ, ఆర్టీసీ అధికారులు పద్మావతి, గంగాధర్, బాపిరాజు, తిరుపతి, శ్రీధర్ పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా అమ్మవారు

» ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన



పెదవాల్తేర్ : మహిషాసురమర్దినిగా కరకచెట్టు పోలమాంబ

పెదవాల్తేరు, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి) : పెదవాల్తేరులోని శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ రీతిలో మహిళలతో సామూహిక లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. సాయం త్రం ఆలయ సన్నిధిలో కళావేదికపై డాక్టర్ ద్వారంత్యాగరాజు, శిష్య బృందం నిర్వహించిన భక్త సంగీత గాత్ర కచేరీ శ్రావ్యంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ టి.అన్నపూర్ణ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ శరన్నవ రాత్రుల్లో దుర్గాదేవిని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం గాత్ర సంగీత కళాకారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.గాయత్రి, ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంపీ రాజశేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ డైవర్స్ కాలనీలో వెలసిన బాలా త్రిపుర సుందరీ సహిత మల్లేశ్వర స్వామి ఆలయంలో దేవీనవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని బుధవారం మహిషాసుర మర్దిని అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా సామూహిక లక్ష కుంకుమార్చనలు నిర్వ హించినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు, చీఫ్ ట్రస్టీ కృష్ణంరాజు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే దీనదయాళ్‌పురంలో గ ల విజయ దుర్గా అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు చేపట్టినట్టు యల్లమల్లి సురేష్ తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ సామూహిక కుంకుమార్చన పూజలో పాల్గొన్నారు.



ఆరిలోవ : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నోట్ల మార్పిడి పేరుతో రూ.ఆరు లక్షలకు టోకరా

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ స్టేషన్ పరిధిలో రూ.రెండు వేల నోట్ల మార్పిడి పేరిట భారీ మోసం జరిగింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ ధనుంజయనాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలోని అప్పలస్వామి వీధికి చెందిన సకల రఘుకుమార్ (47)కు, అదే ప్రాంతానికి చెందిన తన మిత్రుడు సంజీవరెడ్డి ద్వారా స్వామినాయుడు అనే వ్యక్తితో ఫోన్ ద్వారా పరిచయం అయ్యాడు. వారం రోజుల క్రితం వారి సంభాషణలో స్వామినాయుడు తన వద్ద రూ.పది లక్షల విలువైన రెండు వేల రూపాయల నోట్లు ఉన్నాయని, వాటిని తీసుకొని తనకు రూ.6 లక్షలు ఇస్తే చాలని అన్నాడు. అది విన్న రఘుకుమార్ తనకు వచ్చే రెండు వేల నోట్లను ఆర్‌బీఐ ఇచ్చిన వెసులుబాటుతో మొత్తం మార్చుకోగలననే ధీమాతో ఈ ప్రతిపాదనకు అంగీకరించాడు.

ఈ క్రమంలో రఘుకుమార్ తన మిత్రుడు సంజీవ రెడ్డితో కలసి విశాఖ నగరానికి చేరుకొని మద్దిలపాలెం ఆర్టీసీ బస్టాండు దరి కీర్తి రెసిడెన్సీ వద్దకు వచ్చారు. మంగళవారం ఉదయం కీర్తి రెసిడెన్సీ ఎదురుగా తనకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులు వస్తారని, వారికి మీ సొమ్ము చూపించాలని స్వామినాయుడు ఫోన్‌లో కోరాడు. ఈ మేరకు ఉదయం ఎనిమిదిన్నర సమయంలో అక్కడికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు రఘుకుమార్ వద్ద ఉన్న రూ.6 లక్షలు లెక్కించి, సరిగ్గానే ఉన్నాయని పేర్కొంటు, వారి వద్ద ఉన్న ఒక బ్యాగులో వాటిని ఉంచి, ఆ బ్యాగ్‌కు తాళం వేసి మరీ ఒక సూట్ కేసులో పెట్టి, తిరిగి ఆ సూట్ కేసును రఘుకుమార్‌కు అందించారు.

తాము రూ.రెండు వేల నోట్లు తీసుకొని వస్తామని, అంతవరకూ అక్కడే వేచి ఉండాలని చెప్పి తిరిగి రాలేదు. అయితే ఆ ఇద్దరు వ్యక్తులు చాలా సేపటి వరకూ రాకపోవడంతో స్వామి నాయుడుకు ఫోన్ చేశాడు. అయితే స్వామినాయుడు ఫోన్ స్విచాఫ్ చేయడంతో అనుమానం కలిగింది. వెంటనే రఘు తనకు ఆ ఇద్దరు వ్యక్తులు ఇచ్చిన బ్యాగును తెరిచి చూడగా, అందులో నకిలీ అయిదు వందలు, తెల్లకాగితాలు మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. ఆ ఇద్దరు వ్యక్తులు తమను ఏమార్చి బ్యాగు తస్కరించినట్టు గమనించారు. తాము మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఖజానా శాఖ డీడీగా మోహనరావు

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖజానా అధికారిగా (డిప్యూటీ డైరెక్టర్ హోదా) కె.మోహనరావు నియమితులయ్యారు. ప్రస్తుతం శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో అకౌంట్స్ అధికారిగా అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న మోహనరావుకు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి విశాఖలో పోస్టింగ్ ఇచ్చారు. సీతమ్మధార సబ్‌ట్రెజరీలో ఏటీవోగా పనిచేస్తున్న జి.గోవిందరావుకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి గుంటూరులోని ఉద్యానవన కమిషనరేట్‌లో పోస్టింగ్ ఇచ్చారు.

బీజేపీ విశాఖ జిల్లా మీడియా ఇన్‌చార్జిగా కోటేశ్వరరావు

పెదవాల్తేరు/ బీచ్ రోడ్డు అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా మీడియా ఇన్‌చార్జిగా తిప్పనబోయిన కోటేశ్వరరావును నియమించారు. బుధవారం బీజేపీ నగర కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్ రాజు చేతుల మీదుగా కోటేశ్వరరావునియామకపత్రం అందజేశారు.

అథ్లెటిక్స్‌లో శైలజకు స్వర్ణ పతకాలు

డాబాగార్డెన్స్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం జిల్లాకు చెందిన బాకి శైలజ ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 25 వరకు గుంటూరులో జరిగిన 36వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో 4+100 రిలేలో కాంస్యం పతకం సాధించింది. అలాగే ఏలూరు డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మైదానం (గుంటూరు)లో జరిగిన 38వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో 100 మీటర్‌లో బంగారు పతకం, 200 మీటర్ బంగారు పతకం, 4+100 రిలేలో బంగారు పతకం సాధించి విశాఖ జిల్లాకు శైలజ కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం శైలజకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, ఆంధ్రవిశ్వవిద్యాలయం వ్యాయామ విద్య డైరెక్టర్ ఎన్.విజయమోహన్ అభినందనలు తెలియజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షిస్తూ ఇటువంటి విజయానికి కారుకులైన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ ఎస్.గిరీష్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్‌లో శైలజ శిక్షణ పొంది,



శైలజను అభినందిస్తున్న ఏయూ వ్యాయామ విద్య డైరెక్టర్ విజయమోహన్, వెంకటేశ్వరరావు

చేపల బజార్ ఏర్పాటుకు వినతి

ఆరిలోవ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : తోటగరువులో కొత్తగా ఏర్పాటు చేసిన రైతు బజార్‌కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చేపల బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మత్సకారుల సంఘాల నాయకులు రాగతి అచ్యుతరావు తదితరులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో సుమారు 50 కుటుంబాల వారు చేపలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నారు అని వారు తెలిపారు. కాబట్టి రైతు బజార్‌కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చేపల బజార్ ఏర్పాటు చేస్తే వారి జీవనోపాధికి మార్గం చూపించవారవుతారని కోరారు. ఈ విషయమై గతంలో కూడా వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

తీరంలో దసరా సందడి

» దసరా సెలవుల నేపథ్యంలో సందర్శకుల తాకిడి



సబ్ మెరైన్ వద్ద సందర్శకుల తాకిడి

బీచ్ రోడ్డు, అక్టోబర్ 1, (ఆంధ్రజ్యోతి) : దసరా సెలవుల నేపథ్యంలో పర్యాటక ప్రాంతం బీచ్‌రోడ్డుకు బుధవారం సందర్శకులు పోటెత్తారు. ఉదయం నుంచి సందర్శకుల తాకిడి కనిపించింది. విశాఖ నగరానికి ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి సందర్శకులు అధికంగా వచ్చారు. వీరిలో అధిక శాతం ఆర్కే బీచ్‌కు చేరుకొని ఆటపాటలతో గడిపారు. దీంతో తీర ప్రాంతంలో రోజంతా సందడి నెలకొంది. ఆర్కే బీచ్ వద్ద పర్యటక స్థలాల వద్ద ఎక్కడ చూసినా జన సందడి కనిపించింది. పిల్లల సందడి ఎక్కువగా కనిపించింది. ముఖ్యంగా తెలుగు మ్యూజియం, సబ్‌మెరైన్, టీయు-142 ఎయిర్‌క్రాఫ్ట్, సీ-హరియార్, హెలికాప్టర్ మ్యూజియం తిలకించేందుకు సందర్శకులు పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. ఎండ ప్రభావం తగ్గి వాతావరణం అనుకూలించడంతో పిల్లలు, పెద్దలంతా సంతోషంగా తీరం వద్ద గడిపేందుకు ఇష్టపడుతున్నారు. మ్యూజియంల వద్ద భారీ క్యూలైన్ ఉన్నా ప్రజలు గంటల తరబడి వేచి ఉంటున్నారు. దీంతో తీరంలో వాహనాలు పార్కు చేయడానికి స్థలం లేక రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. పోలీసులు దీన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గస్తీ చేపట్టారు.

పింఛన్ల పంపిణీ

వెంకోజీపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని టీడీపీ 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ సచివాలయం సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని పేర్కొన్నారు.

ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించాలి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని


కలెక్టర్ హరేంధిర ప్రసాద్

వివిధ బ్యాంకర్ల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక అవగాహన శిబిరాలు, ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. అధిక మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరిగే సమయంలో బ్యాంకర్లు సునిశిత పరిశీలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ సామాన్యులు, రైతుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, సులభతర విదానాలలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని, రైతులకు, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు సులభంగా అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ప్రతినిధులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

'దేవుడి సేవ చేయడం నా భాగ్యం'


ఈవో రమాభాయిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సీతంపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సీతంపేట ప్రధాన కూడలిలో గల దుర్గాగణపతి ఆలయంలో కార్యనిర్వహణాధికారిణిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన రమాభాయిని ఆలయ అర్చకుడు నటరాజన్, కార్పొరేటర్ సారిపిల్లి గోవిందు బుధవారం సన్మానించారు. అర్చకులు వేదాశీర్వచనమిచ్చారు. తన జీవితంలో దేవుడి సేవ చేయడం భాగ్యమని రమాభాయి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు


సీతంపేటలో సరస్వతి దేవి అలంకారంలో దుర్గాదేవి అమ్మవారు


సీతమ్మధారలో శ్రీరాముడి అవతారంలో వెంకటేశ్వర స్వామి


వన్‌టౌన్‌లో కన్యకాపరమేశ్వరీ అమ్మవారు పద్మావతి దేవిగా దర్శనమిస్తున్న దృశ్యం

మహారాణిపేట/డాబాగార్డెన్స్/సీతమ్మధార/మురళీనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల పరిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ప్రముఖ ఆలయాల్లో అమ్మవార్లను వివిధ దేవీ రూపాల్లో అలంకరించి కొలుస్తున్నారు. మహానవమి సందర్భంగా బుధవారం వన్‌టౌన్‌లోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో పద్మావతిదేవిగా 108 స్వర్ణ పుష్పాలతో అలంకృతమై భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. మహిళలు కోటి కుంకుమార్చన, హోమం, పారాయణం చేశారు. గురువారం కన్యకాపరమేశ్వరీ అమ్మవారు విజయదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిస్తారు. మధ్యాహ్నం చండీ హోమం, శమీపూజ నిర్వహిస్తారు. డాబాగార్డెన్స్‌లోని శివరామకృష్ణ ఆలయంలో ఉమాదేవి అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి సాయంత్రం అమ్మవారికి హారతులిచ్చారు. ఆలయ ఈవో డీవీ బాబా ఏర్పాట్లు పర్యవేక్షించారు. సామూహిక అభిషేకాల్లో మహిళలు పాల్గొన్నారు. సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్స్‌లో గల షిరిడి సాయిబాబా, వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి దేవాలయంలో దుర్గాదేవి అమ్మవారిని బుధవారం సరస్వతీ దేవిగా అలంకరించారు. ఈఓ బండారు ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో వెంకటేశ్వర స్వామిని శ్రీరామావతారంలో సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. మురళీనగర్ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దసరా త్రిరాత్ర సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం పద్మావతి అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు జరిగాయి. సామ్రాజ్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయదాత కె.శివరామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులు 'ఆధ్యాత్మిక స్తోత్ర రత్నావళి' పేరుతో ఓ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అర్చకులు వాసుశర్మ, శేషస్వామి ఈఓ బి.ప్రసాద్ తదితరులు దాత కుటుంబికులకు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించి సన్మానించారు. భక్తులకు ఈ పుస్తకాల్ని విరాళంగా పంచారు.


మురళీనగర్ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు

పింఛన్లతో అభాగ్యులకు భరోసా: ఎంపీ శ్రీభరత్

అక్కయ్యపాలెం/అల్లిపురం/సీతంపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎటువంటి ఆధారం లేని అభాగ్యులకు ప్రభుత్వం ప్రతినెలా పింఛన్ అందజేస్తూ భరోసా కల్పిస్తోందని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. బుధవారం గ్రేటర్ 44వ వార్డులో పింఛన్లు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తాయన్నారు. నాయకులు గండి బాబ్జి, దువ్వారపు రామారావు, బొడ్డేటి మోహన్, బొడ్డేటి శ్రీదేవి, పైలా ముత్యాలనాయుడు, గారపాటి సతీష్, మళ్ల లక్ష్మి పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జనసేన నాయకుడు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డులోని వృద్ధులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, జనసేన నాయకులు పాల్గొన్నారు. 25వ వార్డు సీతంపేటలో దివ్యాంగులకు, వృద్ధులకు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పింఛన్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇసరపు వాసు, నొడగల కృష్ణ ఇసరపు వెంకట లక్ష్మి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.


44వవార్డులో పింఛన్లు అందిస్తున్న ఎంపీ శ్రీభరత్

ప్రతి మత్స్యకారుడికి లబ్ధి చేకూర్చాలి: కలెక్టర్

మహారాణిపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి మత్స్యకారుడికి లబ్ధి చేకూరేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలుపై బుధవారం కలెక్టరేట్‌లో ఆయన సమీక్షించారు. బోటు ఇంజన్లు, వలలు, టెడ్ యూనిట్లు మరికొందరికి ఇవ్వాలని ప్రతిపాదించారు. బ్యాక్ యార్డు ఆర్నమెంటల్ హ్యాచరీలు, సీ ఫీడ్ పెంపకంపై దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం తిమ్మాపురం మహిళా మత్స్యకార సంఘానికి విశాఖ పోర్టు సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన చేపల రవాణా వాహనాన్ని కలెక్టర్ అందజేశారు. జెడ్పీ సీఈవో నారాయణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

తీరం కోత నివారణకు రూ.222.22 కోట్లు

... 7వ పేజీ తరువాయి

మిటిగేషన్ ప్రోగ్రామ్-ఫేజ్ 2 కింద రూ.222.22 కోట్లు ఇవ్వడానికి అంగీకరిస్తూ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధుల్లో 90 శాతం అంటే రూ.200 కోట్లు కేంద్రం ఇస్తుంది. మిగిలిన పది శాతం అంటే రూ.22.22 కోట్లు రాష్ట్రం ఇస్తుంది. అనేక ప్రయత్నాల మీదట నిధులు విడుదల కావడంతో వాటిని సద్వినియోగం చేస్తామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ నిధులతో పెదజాలరిపేట, మంగమారిపేట, భీమిలి ప్రాంతాల్లో సముద్రపు గోడలు నిర్మిస్తారు. అదేవిధంగా ఆర్కే బీచ్‌లో రిటెన్షన్ గోడ నిర్మిస్తారు. గోకుల్ పార్క్ వద్ద గ్రోయిన్ నిర్మిస్తారు. రుషికొండ, చేపలుప్పాడ, తదితర ప్రాంతాల్లో ఇసుక మేటలు పునరుద్ధరిస్తారు. ఇవన్నీ కేంద్రానికి ప్రతిపాదించిన వాటిలో ఉన్నాయి.

వాయుగండం

... 7వ పేజీ తరువాయి

ఉధృతంగా ఎగిసిపడుతున్నాయి. మూడు ఓడరేవుల్లోనూ మూడో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. జిల్లాలో బుధవారం రాత్రి నుంచి వర్షాలు పెరుగుతాయని, శుక్రవారం వరకూ అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తుఫాన్ హెచ్చరిక కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టరేట్‌తో పాటు విశాఖపట్నం, భీమిలి ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీశంకర్ తెలిపారు. కలెక్టరేట్‌లో 0891-2590100, 0891-2590102, విశాఖ ఆర్డీవో కార్యాలయంలో 8500834958, భీమిలి ఆర్డీవో కార్యాలయంలో 8074425598 ఫోన్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.

కుంజర మహా గణపతికి పంచామృతాభిషేకం

అక్కయ్యపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యానమందిరంలో కుంజర మహా గణపతి, కూర్మనాథ విగ్రహాలకు పూజ, అర్చన, పంచామృతాభిషేకాలు జరిగాయి. భక్తులు స్వహస్తాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

దొండపర్తి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దొండపర్తి రామాలయం వీధిలో బుధవారం పారిశుధ్య కార్మికులను బీజేపీ జిల్లా కార్యదర్శి కారాల మహేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. బీజేపీ పార్వతీపురం, శ్రీకాకుళం ఇన్‌చార్జ్‌లు ఎస్వీఎస్ ప్రకాశ్‌రెడ్డి, ఎన్.విజయానందరెడ్డి, విశాఖ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, టీడీపీ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, 42వ వార్డు బీజేపీ అధ్యక్షుడు గురుగోవింద్, బులుసు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విజయాలకు ప్రతీక విజయదశమి

డాబాగార్డెన్స్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పర్వదినం విజయాలకు ప్రతీకగా నిలుస్తుందని ప్రజాపిత బ్రహ్మకుమారీల ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బీకే రామేశ్వరి అన్నారు.బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. గురువారం సాయంత్రం జీవీఎంసీ గాంధీ పార్కులో రావణ దహనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నగర సీపీ శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, స్కూల్ ఆఫ్ థియేటర్ అధినేత ఆర్.నాగరాజు పట్నాయక్, సంఘమిత్ర సూరిబాబు, బ్రహ్మకుమారీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టాభిషేకం

- టీటీడీ లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా పట్టాభి ప్రమాణ స్వీకారం
- హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ, శ్రీభరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీకృష్ణ


వెంకన్న ఆలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడితో పట్టాభి కుటుంబసభ్యులు

సాగర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా చోడే వెంకటపట్టాభిరామ్ బుధవారం రుషికొండ శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ఎంపీ ఎం.శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, నేతలు సీతంరాజు సుధాకర్, దువ్వాడ రామారావు, 8వవార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వెంకటపట్టాభిరామ్‌కు సముచిత గౌరవం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికైనా తగిన గుర్తింపు ఇచ్చినందుకు టీడీపీ అధినేత, స్థానిక నేతలను అభినందిస్తున్నానన్నారు. టీడీపీ హయాంలోనే 2017లో రుషికొండ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ప్రతిపాదన రూపుదాల్చడం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ ఆలయాన్ని తామే తెచ్చామని వైసీపీ చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అనంతరం వెంకటపట్టాభిరామ్ మాట్లాడుతూ మహత్తర బాధ్యతను అప్పగించారన్నారు. పెద్దల ఆశీస్సులు, గురువు అయ్యన్నపాత్రుడు, సోదరుడు వెలగపూడి రామకృష్ణబాబు, ఎంపీ భరత్ ఇతర నేతల సమక్షంలో ప్రమాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ ఆవిర్భావంలో తనకూ చిన్న పాత్ర ఉండడం ఆనందమన్నారు. అందరి సహకారంతో మరిన్ని దైవ కార్యక్రమాలను రూపొందించేందుకు కృషిచేస్తానన్నారు. బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాభిని అభిమానులు, స్నేహితులు, టీడీపీ నేతలు సత్కరించారు.

ఇకపై రోజుకు 19 వేల టన్నుల ఉత్పత్తి

- ఆదేశాలు జారీచేసిన ఉక్కు యాజమాన్యం
- సెప్టెంబరులో రూ.1,840 కోట్ల అమ్మకాలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం స్టీల్ ప్లాంటు యాజమాన్యం అక్టోబరు ప్రారంభం నుంచి రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. ఈ స్థాయిలో ఉత్పత్తి చేసినప్పుడే నష్టాలను అధిగమించి, లాభాల బాట పడతామని ఉద్యోగులకు చెబుతోంది. అలాగైతేనే సకాలంలో జీతాలు ఇవ్వగలుగుతామని పేర్కొంటోంది. ఇటీవల రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో నిర్వహణ లోపాల వల్ల ముడి పదార్థాలు సరిగ్గా అందక ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. సెప్టెంబరులో ఒక్కోరోజు పది వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో యాజమాన్యం ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించిందని చెబుతున్నారు. ప్లాంటులో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే 21 వేల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అయితే కొన్నాళ్లుగా ముడి పదార్థాల సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆశించిన ఉత్పత్తి జరగడం లేదు. వర్షాలు కురిస్తే ఎన్‌ఎండీసీ నుంచి ఐరన్‌ఓర్‌తో వచ్చే రైళ్ల సంఖ్య తగ్గిపోతోంది. అదే సమయంలో రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో కన్వేయర్లకు అడ్డంకులు ఏర్పడడం వల్ల ట్రక్కులతో మెటీరియల్ సరఫరా చేయాల్సి వస్తోంది. దీంతో ఉత్పత్తి తగ్గుతోంది. ముడి పదార్థాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, నిర్వహణ పనులు చేపడితే అంతకుమించి ఉత్పత్తి సాధిస్తామని ఉద్యోగవర్గాలు చెబుతున్నాయి. అందుకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాయి.

ఇంకా తగ్గనున్న ఉద్యోగుల సంఖ్య

స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి సామర్థ్యానికి మించి ఉద్యోగులు ఉన్నారని ఢిల్లీలోని ఉక్కు మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఇప్పటికే ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గించేసింది. వీఆర్ఎస్ ద్వారా 2,300 మందిని ఇంటికి పంపించారు. ప్రస్తుతం ప్లాంటులో ఎగ్జిక్యూటివ్‌లు 2,887 మంది, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 6,652 మంది కలిపి మొత్తం 9,539 మంది ఉన్నారు. ఆ సంఖ్య కూడా ఇంకా తగ్గించాల్సి ఉందని ఇటీవల కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పడం గమనార్హం. ఇదిలావుండగా ఈ ఏడాది సెప్టెంబరు నెలలో సుమారు 3.61 లక్షల టన్నుల స్టీల్‌ను విక్రయించారు. దీని విలువ రూ.1,840 కోట్లు. పాత బకాయిలు అన్నీ కలుపుకోగా రూ.2,100 కోట్లు వసూలయ్యాయని సమాచారం. రెండు వారాల క్రితం స్టీల్ ప్లాంటును సందర్శించిన ఉక్కు శాఖ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ అక్టోబరు నుంచి ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు యాజమాన్యం జీతాలు విడుదల చేస్తుందని ఉద్యోగ వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

ఆకర్షణీయంగా బొమ్మల కొలువు

డాబాగార్డెన్స్/సీతంపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా నగరంలోని జి.రఘురామారావు సతీమణి జి.శాంతిరావు, సీతంపేట రాజేంద్రనగర్‌లో డాక్టర్ ఎస్ఏఎస్ మూర్తి దంపతులు ఆకర్షణీయంగా బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ రకాల విగ్రహాలు, దేవతామూర్తులు, దశావతారాలను పొందుపరిచారు. జి.శాంతిరావు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా మన ధర్మాన్ని అనుసరిస్తూ సనాతన సంప్రదాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలిపేలా బొమ్మల కొలువు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఎ.సుందరిమూర్తి దంపతులు తెలిపారు. రామాయణం, భారతం, భాగవతాలు, వెంకటేశ్వర స్వామి, శివ కల్యాణం, కైలాసం, భక్త కన్నప్ప, సాయిబాబా చరిత్రలు, అష్టలక్ష్మి అమ్మవార్లు తదితర అంశాలతో బొమ్మల కొలువులు ఏర్పాటు చేశారు. రెండు చోట్ల పలువురు ఆసక్తిగా బొమ్మల కొలువులను వీక్షించారు.


శాంతిరావు ఇంట్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు

మేయర్, జీవీఎంసీ కమిషనర్ విజయదశమి శుభాకాంక్షలు

వెంకోజీపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ నగర ప్రజలకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నగర ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించాలని, అందరి జీవితాలలో ఆనంద వెలుగులు నింపాలని, జగన్మాత అయిన దుర్గమ్మ క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలను ప్రజలందరికీ ప్రసాదించాలని కోరుకున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

డీఐఈవోగా ఉమారాణి బాధ్యతల స్వీకారం



బాధ్యతలు స్వీకరించిన ఉమారాణి

మద్దిలపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి (ఎఫ్ఏసీ)గా బుధవారం పి.ఉమారాణి పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, జిల్లా ఇంటర్ బోర్డు కార్యాలయం సిబ్బంది ఆమెకు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఉమారాణి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో వచ్చే ఏడాది నిర్వహించే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఇప్పటి నుంచే కళాశాల్లో ప్రణాళికబద్ధంగా బోధన నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో డొక్క సీతమ్మ పథకం కింద మధ్యాహ్నం భోజనం విద్యార్థులందరూ వినియోగించుకునేలా చూస్తామన్నారు. విద్యార్థులకు భోజనం సదుపాయం ఉన్నందున రెండోపూట కూడా గైర్హాజరు కాకుండా తరగతుల్లో ఉంటారని, దీనివల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెన ప్రారంభోత్సవం వాయిదా

మల్కాపురం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెన ప్రారంభోత్సవాన్ని ఈనెల 10వ తేదీకి వాయిదా పడింది. దసరా రోజున ఈ వంతెన ప్రారంభించి ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇస్తామని అధికారులు ప్రకటన చేశారు. కానీ వివిధ కారణాల వల్ల ఈ ప్రారంభోత్సవం వాయిదా వేసినట్టు తెలిపారు. 2024 ఆగస్టు 1న వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. 2025 జూన్‌కు పూర్తి చేయాలి కానీ వివిధ కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. కాంట్రాక్టర్, పోర్టు అధికారుల నిర్లక్ష్యం వల్లే వంతెన నిర్మాణం ఆలస్యమైందని పలువురు విమర్శిస్తున్నారు.

సినిమా గైడ్

● **కాంతార** : మెలోడి, శరత్, శ్రీరామా, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2(104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
● **ఓజీ** : శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, , లీలామహల్, కిన్నెర, కామేశ్వరి, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
● **మిరాయి**: లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
● **ఘాటీ** : ముక్తాస్, (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 20, వంకాయలు (తెలుపు) 36, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 32, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 36, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 72, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 50, దోస కాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 32, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిలగడదుంపలు 32, కంద 40, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనస పొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 70, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	125
లైవ్ ధర	140
విత్ స్కిన్	250
స్కిన్‌లెస్	260

ఆరిలోవ రైతుబజార్ ప్రారంభం

▸▸ 3000 చదరపు గజాల విస్తీర్ణంలో 43 స్టాల్లు, రెండురెస్ట్ రూంలు, 250 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంటు ఏర్పాటు

ఆరిలోవ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సంయుక్తంగా బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ రైతుబజార్‌ను తోటగరువు వద్ద రూ. 80 లక్షల రూపాయలు మార్కెటింగ్‌నిధులతో నిర్మించారు. 3000 చదరపు గజాల విస్తీర్ణంలో 43 స్టాళ్లు, రెండురెస్ట్ రూంలు, 250 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంటుతో నిర్మించినట్టు ఎస్టేట్ అధికారి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చినగదిలి రూరల్ మండల తహసీల్దార్ పాల్ కిరణ్ 10, 13 వార్డుల కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, కెల్ల సునీత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, బీజేపీ మెడికల్ కన్వీనర్ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, నేతలు గాడి సత్యం, రాగతి అచ్యుతరావు, ఒమ్మి పోలారావు, ధర్మారావు, మజ్జి రమణి, కాకి గంగరాజు, బుడుమూరు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాంతలో రైతు బజార్ ఏర్పాటు చేయడంతో పరిసర ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేసారు. ఇక్కడ వారంతా ఇప్పటి వరకూ ఎంవీపీ, సీతమ్మధార రైతుబజార్లకు వెళ్లాల్సి వచ్చేది. ఇందుకోసం రెండు బస్సులు మారాల్సి వచ్చేది. ఇప్పుడు తోటగరువు వద్ద రైతు బజార్ ఏర్పాటుతో ఆ బాధలు తప్పనున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటు పైనాపిల్ కాలనీ నుంచి అటు విశాలాక్షినగర్ వాసులకు ఈ రైతుబజార్ అందుబాటులో ఉంటుందని అంటున్నారు.



ఆరిలోవ రైతుబజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, జేసీ మయూర్‌అశోక్, పాల్గొన్న 10, 13 వార్డుల కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, కెల్ల సునీత తదితరులు

2, 3 తేదీల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఖాదీ సంత

పెదవాల్తేరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ అధ్వర్యంలో బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాలు ఎదురుగా అక్టోబరు 2, 3 తేదీల్లో ఖాదీ సంత నిర్వహించనున్నట్టు ఆ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్ రాజు పేర్కొన్నారు. బుధవారం నగర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ 'ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ' నినాదంతో స్వదేశీ వస్తువుల తయారీదారులను ప్రోత్సహించే ఉద్దేశంతో చేనేత, హస్తకళల సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ సవరణ విధానం వల్ల లభిస్తున్న ప్రయోజనాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి ఎస్వీఎస్ ప్రకాశ్‌రెడ్డి, బీజేపీ విశాఖ జిల్లా మీడియా ఇన్‌చార్జి టి. కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పరశురామ్‌రాజు, నాగేంద్ర తదితరులు

'పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి'

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం అధికారులు, సిబ్బంది రోజులో గంట కేటాయించాలని సూచించారు. ఆర్టీసీ, హెచ్‌పీసీఎల్ బుధవారం ద్వారకాబస్‌స్టేషన్‌లో స్వచ్ఛభారత్ నిర్వహించాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, కార్యాలయాల్లో ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నామన్నారు. అనంతరం పరిశుభ్రతా నియమాలు పాటిస్తామంటూ ప్రతిజ్ఞచేశారు. ప్రయాణికులకు కాటన్ సంచులను పంపిణీ చేశారు. హెచ్‌పీసీఎల్ డైరెక్టర్ రామకృష్ణ, ఆర్టీసీ అధికారులు పద్మావతి, గంగాధర్, బాపిరాజు, తిరుపతి, శ్రీధర్ పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా అమ్మవారు

▸▸ ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన



పెదవాల్తేర్ : మహిషాసురమర్దినిగా కరకచెట్లు పోలమాంబ

పెదవాల్తేరు, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి) : పెదవాల్తేరులోని శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ రీతిలో మహిళలతో సామూహిక లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో కళావేదికపై డాక్టర్ ద్వారంత్యాగరాజు, శిష్య బృందం నిర్వహించిన భక్త సంగీత గాత్ర కచేరీ శ్రావ్యంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ టి.అన్నపూర్ణ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో దుర్గాదేవిని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం గాత్ర సంగీత కళాకారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.గాయత్రి, ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంవీ రాజశేఖర్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ డైవర్స్ కాలనీలో వెలసిన బాలా త్రిపుర సుందరీ సహిత మల్లేశ్వర స్వామి ఆలయంలో దేవీనవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని బుధవారం మహిషాసుర మర్దిని అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా సామూహిక లక్ష కుంకుమార్చనలు నిర్వ హించినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు, చీఫ్ ట్రస్టీ కృష్ణంరాజు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే దీనదయాళ్‌పురంలో గ ల విజయ దుర్గా అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు చేపట్టినట్టు యల్లమల్లి సురేష్ తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ సామూహిక కుంకుమార్చన పూజలో పాల్గొన్నారు.



ఆరిలోవ : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నోట్ల మార్పిడి పేరుతో రూ.ఆరు లక్షలకు టోకరా

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ స్టేషన్ పరిధిలో రూ.రెండు వేల నోట్ల మార్పిడి పేరిట భారీ మోసం జరిగింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ ధనుంజయనాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలోని అప్పలస్వామి వీధికి చెందిన సకల రఘుకుమార్ (47)కు, అదే ప్రాంతానికి చెందిన తన మిత్రుడు సంజీవరెడ్డి ద్వారా స్వామినాయుడు అనే వ్యక్తితో ఫోన్ ద్వారా పరిచయం అయ్యాడు. వారం రోజుల క్రితం వారి సంభాషణలో స్వామినాయుడు తన వద్ద రూ.పది లక్షల విలువైన రెండు వేల రూపాయల నోట్లు ఉన్నాయని, వాటిని తీసుకొని తనకు రూ.6 లక్షలు ఇస్తే చాలని అన్నాడు. అది విన్న రఘుకుమార్ తనకు వచ్చే రెండు వేల నోట్లను ఆర్‌బీఐ ఇచ్చిన వెసులుబాటుతో మొత్తం మార్చుకోగలననే ధీమాతో ఈ ప్రతిపాదనకు అంగీకరించాడు.

ఈ క్రమంలో రఘుకుమార్ తన మిత్రుడు సంజీవ రెడ్డితో కలసి విశాఖ నగరానికి చేరుకొని మద్దిలపాలెం ఆర్టీసీ బస్టాండు దరి కీర్తి రెసిడెన్సీ వద్దకు వచ్చారు. మంగళవారం ఉదయం కీర్తి రెసిడెన్సీ ఎదురుగా తనకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులు వస్తారని, వారికి మీ సొమ్ము చూపించాలని స్వామినాయుడు ఫోన్‌లో కోరాడు. ఈ మేరకు ఉదయం ఎనిమిదిన్నర సమయంలో అక్కడికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు రఘుకుమార్ వద్ద ఉన్న రూ.6 లక్షలు లెక్కించి, సరిగ్గానే ఉన్నాయని పేర్కొంటు, వారి వద్ద ఉన్న ఒక బ్యాగులో వాటిని ఉంచి, ఆ బ్యాగ్‌కు తాళం వేసి మరీ ఒక సూట్ కేసులో పెట్టి, తిరిగి ఆ సూట్ కేసును రఘుకుమార్‌కు అందించారు.

తాము రూ.రెండు వేల నోట్లు తీసుకొని వస్తామని, అంతవరకూ అక్కడే వేచి ఉండాలని చెప్పి తిరిగి రాలేదు. అయితే ఆ ఇద్దరు వ్యక్తులు చాలా సేపటి వరకూ రాకపోవడంతో స్వామి నాయుడుకు ఫోన్ చేశాడు. అయితే స్వామినాయుడు ఫోన్ స్విచాఫ్ చేయడంతో అనుమానం కలిగింది. వెంటనే రఘు తనకు ఆ ఇద్దరు వ్యక్తులు ఇచ్చిన బ్యాగును తెరిచి చూడగా, అందులో నకిలీ అయిదు వందలు, తెల్లకాగితాలు మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. ఆ ఇద్దరు వ్యక్తులు తమను ఏమార్చి బ్యాగు తస్కరించినట్టు గమనించారు. తాము మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఖజానా శాఖ డీడీగా మోహనరావు

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖజానా అధికారిగా (డిప్యూటీ డైరెక్టర్ హోదా) కె.మోహనరావు నియమితులయ్యారు. ప్రస్తుతం శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో అకౌంట్స్ అధికారిగా అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న మోహనరావుకు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి విశాఖలో పోస్టింగ్ ఇచ్చారు. సీతమ్మధార సబ్‌ట్రెజరీలో ఏటీవోగా పనిచేస్తున్న జి.గోవిందరావుకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి గుంటూరులోని ఉద్యానవన కమిషనరేట్‌లో పోస్టింగ్ ఇచ్చారు.

బీజేపీ విశాఖ జిల్లా మీడియా ఇన్‌చార్జిగా కోటేశ్వరరావు

పెదవాల్తేరు/ బీచ్ రోడ్డు అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా మీడియా ఇన్‌చార్జిగా తిప్పనబోయిన కోటేశ్వరరావును నియమించారు. బుధవారం బీజేపీ నగర కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్ రాజు చేతుల మీదుగా కోటేశ్వరరావునియామకపత్రం అందజేశారు.

అథ్లెటిక్స్‌లో శైలజకు స్వర్ణ పతకాలు



శైలజను అభినందిస్తున్న ఏయూ వ్యాయమ విద్య డైరెక్టర్ విజయమోహన్, వెంకటేశ్వరరావు

డాబాగార్డెన్స్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం జిల్లాకు చెందిన బాకి శైలజ ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 25 వరకు గుంటూరులో జరిగిన 36వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో 4+100 రిలేలో కాంస్యం పతకం సాధించింది. అలాగే ఏలూరు డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మైదానం (గుంటూరు)లో జరిగిన 38వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో 100 మీటర్‌లో బంగారు పతకం, 200 మీటర్ బంగారు పతకం, 4+100 రిలేలో బంగారు పతకం సాధించి విశాఖ జిల్లాకు శైలజ కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం శైలజకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, ఆంధ్రవిశ్వవిద్యాలయం వ్యాయామ విద్య డైరెక్టర్ ఎన్.విజయమోహన్ అభినందనలు తెలియజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షిస్తూ ఇటువంటి విజయానికి కారుకులైన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ ఎస్.గిరీష్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్‌లో శైలజ శిక్షణ పొంది,

చేపల బజార్ ఏర్పాటుకు వినతి

ఆరిలోవ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : తోటగరువులో కొత్తగా ఏర్పాటు చేసిన రైతు బజార్‌కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చేపల బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంఘాల నాయకులు రాగతి అచ్యుతరావు తదితరులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో సుమారు 50 కుటుంబాల వారు చేపలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నారు అని వారు తెలిపారు. కాబట్టి రైతు బజార్‌కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చేపల బజార్ ఏర్పాటు చేస్తే వారి జీవనోపాధికి మార్గం చూపించవారవుతారని కోరారు. ఈ విషయమై గతంలో కూడా వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.

తీరంలో దసరా సందడి

▸▸ దసరా సెలవుల నేపథ్యంలో సందర్శకుల తాకిడి



సబ్ మెరైన్ వద్ద సందర్శకుల తాకిడి

బీచ్ రోడ్డు, అక్టోబర్ 1, (ఆంధ్రజ్యోతి) : దసరా సెలవుల నేపథ్యంలో పర్యాటక ప్రాంతం బీచ్‌రోడ్డుకు బుధవారం సందర్శకులు పోటెత్తారు. ఉదయం నుంచి సందర్శకుల తాకిడి కనిపించింది. విశాఖ నగరానికి ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి సందర్శకులు అధికంగా వచ్చారు. వీరిలో అధిక శాతం ఆర్కే బీచ్‌కు చేరుకొని ఆటపాటలతో గడిపారు. దీంతో తీర ప్రాంతంలో రోజంతా సందడి నెలకొంది. ఆర్కే బీచ్ వద్ద పర్యటక స్థలాల వద్ద ఎక్కడ చూసినా జన సందడి కనిపించింది. పిల్లల సందడి ఎక్కువగా కనిపించింది. ముఖ్యంగా తెలుగు మ్యూజియం, సబ్‌మెరైన్, టీయు-142 ఎయిర్‌క్రాఫ్ట్, సీ-హరియార్, హెలికాప్టర్ మ్యూజియం తిలకించేందుకు సందర్శకులు పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. ఎండ ప్రభావం తగ్గి వాతావరణం అనుకూలించడంతో పిల్లలు, పెద్దలంతా సంతోషంగా తీరం వద్ద గడిపేందుకు ఇష్టపడుతున్నారు. మ్యూజియంల వద్ద భారీ క్యూలైన్ ఉన్నా ప్రజలు గంటల తరబడి వేచి ఉంటున్నారు. దీంతో తీరంలో వాహనాలు పార్కు చేయడానికి స్థలం లేక రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. పోలీసులు దీన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గస్తీ చేపట్టారు.

పింఛన్ల పంపిణీ

వెంకోజీపాలెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని టీడీపీ 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ సచివాలయం సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని పేర్కొన్నారు.

జయ జయహే.. మహిషాసుర మర్దిని


టౌన్‌షిప్: మహిషాసుర మర్దినిగా అమ్మవారు


పెందుర్తి: మహిషాసుర మర్దిగా దర్శనమిస్తున్న తల్లి


అగనంపూడి: మహిషాసుర మర్దిని అలంకరణలో దుర్గమాంబ


సాగరగిరి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులకు వడ్డిస్తున్న ఎమ్మెల్యే పి.గణబాబు

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాలను పలు ప్రాంతాల్లో కన్నులపండువగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పలుచోట్ల దుర్గాదేవి మహిషాసుర మర్దిని భక్తులకు దర్శనమిచ్చారు. స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లోని త్రిశక్తి ఆలయంలోని అమ్మ వార్లకు విశేష పూజలు చేశారు. శ్రీమహాదుర్గా అమ్మవారిని శ్రీమహిషాసురమర్దినిగా, శ్రీమహా సరస్వతిని శ్రీబుద్ధిదాత్రిదేవిగా, శ్రీమహాలక్ష్మిని ఐశ్వర్యలక్ష్మిగా అలంకరించగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు దర్శించు కున్నారు.

అగనంపూడి: ఇక్కడి పోస్టాఫీసు వద్ద గల దుర్గమాంబ ఆలయంలోని అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. పలువురు మహిళలు దుర్గమ్మకు చీరలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అలాగే పెద మడక కొండపై కొలువుదీరిన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు జరిపారు.

అక్కిరెడ్డిపాలెం: తుంగ్లాం దుర్గాదేవి ఆలయంలోని అమ్మవారిని పసుపుకొమ్ములు, శనక్కాయలతో మహిషాసురమర్దిని అవతారంలో అలంకరించారు. అమ్మవారిని కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులతో పాటు భవానీ భక్తులు, దర్శించుకున్నారు. అలాగే నవ్యాంధ్ర మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో కుంకుమపూజలు చేశారు.

పెందుర్తి: దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం శారదాపీఠంలో శారదా రాజస్వరూప రాజశ్యామల అమ్మవారిని, ఉత్తరాంధ్ర శబరిమలై అయ్యప్పస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న దుర్గమ్మను, ఎస్ఆర్‌పురంలో ఉన్న కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. అలాగే వెంకటాద్రి శిఖరం దిగువను ఉన్న మహాకామేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహాకామేశ్వరి పీఠంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించా రు.

సాగర గిరి కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు

మల్కాపురం: దసరా ఉత్సవాలు సందర్భంగా మంగళవారం సాగర గిరి కనకదుర్గ అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 61వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్ ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. .

నేడు అమ్మవారి తెప్పోత్సవం

దసరా నవరాత్రులు ముగిసిన తరువాత ఆలయ నిర్వాహకులు అమ్మవారి తెప్పోత్సవాన్ని గురువారం సాయంత్రం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, సముద్రంలో అమ్మవారి విగ్రహాలు లభించినచోట అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం విగ్రహాలను తిరిగి తీసుకువచ్చి ఆలయంలో పెడతారు.

వేపగుంట, ఎన్.ఎ.డి.జంక్షన్: దసరా ఉత్సవాల సందర్భంగా నాయుడుతోట కృష్ణానగర్ దుర్గా మల్లేశ్వరాలయంలో అమ్మవారిని, వేపగుంట ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. అప్పన్నపాలెం శ్రీ భూలోకమాంబ అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. 90వ వార్డు బుచ్చిరాజుపాలెం శ్రీపైడిమాంబ, దుర్గాలమ్మ, బంగారమ్మ అమ్మవార్ల ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు చేశారు. అనంతరం 500 మంది భవానీలకు అన్నదానం చేశారు. బాజీ జంక్షన్ దగ్గర తోటపోలమ్మ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు, చండీహోమం చేశారు.

ఇకపై రోజుకు 19 వేల టన్నుల ఉత్పత్తి

- ఆదేశాలు జారీచేసిన ఉక్కు యాజమాన్యం
- సెప్టెంబరులో రూ.1,840 కోట్ల అమ్మకాలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం స్టీల్ ప్లాంటు యాజమాన్యం అక్టోబరు ప్రారంభం నుంచి రోజుకు 19 వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. ఈ స్థాయిలో ఉత్పత్తి చేసినప్పుడే నష్టాలను అధిగమించి, లాభాల బాట పడతామని ఉద్యోగులకు చెబుతోంది. అలాగైతేనే సకాలంలో జీతాలు ఇవ్వగలుగుతామని పేర్కొంటోంది. ఇటీవల రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో నిర్వహణ లోపాల వల్ల ముడి పదార్థాలు సరిగ్గా అందక ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. సెప్టెంబరులో ఒక్కోరోజు పది వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో యాజమాన్యం ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించిందని చెబుతున్నారు.

ప్లాంటులో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే 21 వేల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అయితే కొన్నాళ్లుగా ముడి పదార్థాల సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆశించిన ఉత్పత్తి జరగడం లేదు. వర్షాలు కురిస్తే ఎన్ఎండీసీ నుంచి ఐరన్‌ఓర్‌తో వచ్చే రైళ్ల సంఖ్య తగ్గిపోతోంది. అదే సమయంలో రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటులో కన్వేయర్లకు అడ్డంకులు ఏర్పడడం వల్ల ట్రక్కులతో మెటీరియల్ సరఫరా చేయాల్సి వస్తోంది. దీంతో ఉత్పత్తి తగ్గుతోంది. ముడి పదార్థాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, అవసరమైన నిర్వహణ పనులు చేపడితే అంతకుమించి ఉత్పత్తి సాధిస్తామని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. అందుకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాయి.

ఇంకా తగ్గనున్న ఉద్యోగుల సంఖ్య

విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి సామర్థ్యానికి మించి ఉద్యోగులు ఉన్నారని ఢిల్లీలోని ఉక్కు మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఇప్పటికే ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గించేసింది. వీఆర్ఎస్ ద్వారా 2,300 మందిని ఇంటికి పంపించారు. ప్రస్తుతం ప్లాంటులో ఎగ్జిక్యూటివ్‌లు 2,887 మంది, నాన్ ఎగ్జిక్యూటివ్‌లు 6,652 మంది కలిపి మొత్తం 9,539 మంది ఉన్నారు. ఆ సంఖ్య కూడా ఇంకా తగ్గించాల్సి ఉందని ఇటీవల కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పడం గమనార్హం. ఇదిలావుండగా ఈ ఏడాది సెప్టెంబరు నెలలో సుమారు 3.61 లక్షల టన్నుల స్టీల్‌ను విక్రయించారు. దీని విలువ రూ.1,840 కోట్లు. పాత బకాయిలు అన్నీ కలుపుకోగా రూ.2,100 కోట్లు వసూలయ్యాయని సమాచారం. రెండు వారాల క్రితం స్టీల్ ప్లాంటును సందర్శించిన ఉక్కు శాఖ సెక్రటరీ సందీప్ ఫౌండ్రిక్ అక్టోబరు నుంచి ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు యాజమాన్యం జీతాలు విడుదల చేస్తుందని ఉద్యోగ వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.


స్టీల్‌ప్లాంటులో ఉత్పత్తి (ఫైల్ ఫొటో)

పట్టాభిషేకం

- టీటీడీ లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా పట్టాభి ప్రమాణ స్వీకారం
- హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ, శ్రీభరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీకృష్ణ

సాగర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడిగా చోడే వెంకటపట్టాభిరామ్ బుధవారం రుషికొండ శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ఎంపీ ఎం.శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, నేతలు సీతంరాజు సుధాకర్, దువ్వాడ రామారావు, 8వవార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వెంకటపట్టాభిరామ్‌కు సముచిత గౌరవం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికైనా తగిన గుర్తింపు ఇచ్చినందుకు టీడీపీ అధినేత, స్థానిక నేతలను అభినందిస్తున్నానన్నారు. టీడీపీ హయాంలోనే 2017లో రుషికొండ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ప్రతిపాదన రూపుదాల్చ డం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ ఆల యాన్ని తామే తెచ్చామని వైసీపీ చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అనంతరం వెంకటపట్టాభిరామ్ మాట్లాడుతూ మహత్తర బాధ్యతను అప్పగించారన్నారు. పెద్దల ఆశీస్సులు, గురువు అయ్యన్నపాత్రుడు, సోదరుడు వెలగపూడి రామకృష్ణబాబు, ఎంపీ భరత్ ఇతర నేతల సమక్షంలో ప్రమాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ ఆవిర్భావంలో తనకూ చిన్న పాత్ర ఉండడం ఆనందమన్నారు. అందరి సహకారంతో మరిన్ని దైవ కార్యక్రమాలను రూపొందించేందుకు కృషిచేస్తానన్నారు. బాధ్యతలు అప్ప గించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాభిని అభిమానులు, స్నేహితులు, టీడీపీ నేతలు సత్కరించారు.


వెంకన్న ఆలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడితో పట్టాభి కుటుంబసభ్యులు

వాయుగండం

... 7వ పేజీ తరువాయి

ఉధృతంగా ఎగిసిపడుతున్నాయి. మూడు ఓడరేవుల్లోనూ మూడో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. జిల్లాలో బుధవారం రాత్రి నుంచి వర్షాలు పెరుగుతాయని, శుక్రవారం వరకూ అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తుఫాన్ హెచ్చరిక కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

కలెక్టరేట్‌తో పాటు విశాఖపట్నం, భీమిలి ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీశంకర్ తెలిపారు. కలెక్టరేట్‌లో 0891-2590100, 0891-2590102, విశాఖ ఆర్డీవో కార్యాలయంలో 8500834958, భీమిలి ఆర్డీవో కార్యాలయంలో 8074425598 ఫోన్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.

తీరం కోత నివారణకు రూ.222.22 కోట్లు

... 7వ పేజీ తరువాయి

మిటిగేషన్ ప్రోగ్రామ్-ఫేజ్ 2 కింద రూ.222.22 కోట్లు ఇవ్వడానికి అంగీకరిస్తూ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధుల్లో 90 శాతం అంటే రూ.200 కోట్లు కేంద్రం ఇస్తుంది. మిగిలిన పది శాతం అంటే రూ.22.22 కోట్లు రాష్ట్రం ఇస్తుంది. అనేక ప్రయత్నాల మీదట నిధులు విడుదల కావడంతో వాటిని సద్వినియోగం చేస్తామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు.

ఈ నిధులతో పెదజాలరిపేట, మంగమారిపేట, భీమిలి ప్రాంతాల్లో సముద్రపు గోడలు నిర్మిస్తారు. అదేవిధంగా ఆర్‌కే బీచ్‌లో రిటెన్షన్ గోడ నిర్మిస్తారు. గోకుల్ పార్క్ వద్ద గ్రోయిన్ నిర్మిస్తారు. రుషికొండ, చేపలుప్పాడ, తదితర ప్రాంతాల్లో ఇసుక మేటలు పునరుద్ధరిస్తారు. ఇవన్నీ కేంద్రానికి ప్రతిపాదించిన వాటిలో ఉన్నాయి.

వాసీవాలో మహర్నవమి పూజలు


వాసీవాలో శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి పూజల్లో పాల్గొన్న వాసీవా, ఐలా ప్రతినిధులు

ఆటోనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మహర్నవమిని పురస్కరించుకుని విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సూర్య నమస్కారాలు, లలితాసహస్రనామ పూజలు, హోమాలు జరిపారు. మధ్యాహ్నం పెద్దఎత్తున అన్న సమారాధనను చేపట్టారు. కార్యక్రమంలో ఐలా కమిషనర్ ఎ.కిశోర్, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, ఐలా ఇన్‌చార్జి చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, వాసీవా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, కోశాధికారి పరుచూరి ప్రభాకర్, మాజీ చైర్మన్లు యార్లగడ్డ సాంబశివరావు, ఎన్.శేషగిరిరావు, ఏకే బాలాజీలతో పాటు చీకటి సత్యనారాయణ, పి.పద్మావతి, పారిశ్రామికవేత్తలు లంకా బాపిరాజు, కృష్ణప్రసాద్, కొల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఐలా కార్యాలయంలో జరిగిన మహర్నవమి వేడుకల్లో ఐలా కమిషనర్ ఎ.కిశోర్, ఇన్‌చార్జి వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, సెక్రటరీ చీకటి సత్యనారాయణ, మాజీ చైర్మన్లు వై.సాంబశివరావు, ఎన్.శేషగిరిరావు, ఏకే బాలాజీ, సిబ్బంది అంబిక, ఒమ్మి నాయుడు, చిరంజీవి, సన్యాసిరావు, శ్రీను, నానీ, మేరి, తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 20, వంకాయలు (తెలుపు) 36, వంకాయలు (నలుపు) 44, బెండ కాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 36, బీరకాయలు 32, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 36, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మున క్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 72, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 50, దోస కాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 32, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 32, చిల గడదుంపలు 32, కంద 40, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికా యలు 70, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

సినిమా గైడ్

- **ఓజి** : మెలోడి, శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, లీలామహల్, శ్రీరామ, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య, మౌర్య (గోపాలపట్నం),ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి**: లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య(గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కిష్కిందపురి** : శ్రీరామా, నరసింహ (గోపాలపట్నం), (గాజువాక),
- **ఘాటీ** : గోకుల్, ముక్తాస్, (గాజువాక)
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా)

కోడిగుడ్లు (సెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	125
లైవ్ ధర	140
విత్ స్కిన్	250
స్కిన్‌లెస్	260



పెదమడకలో లబ్దిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు. చిత్రంలో కార్పొరేటర్లు, కూటమి నాయకులు ఉన్నారు



దువ్వాడలో వృద్ధురాలికి పింఛన్ నగదు అందజేస్తున్న కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

» పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 85వ వార్డు పరిధి పెదమడక, 79వ వార్డు వేపచెట్టు కూడలిలో బుధవారం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలువురు లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రౌతు శ్రీనివాస్, ఇల్లపు వరలక్ష్మి, టీడీపీ వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర, కూటమి నాయకులు గవర సోమశేఖర్, ఇల్లపు ప్రసాద్, నెల్లి శ్రీనివాసరావు, కె.సత్యారావు, డి.రమేశ్, జి.కనకభవానీ, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో పలువురు లబ్ధిదారులకు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు హనిత, కరణం పైడిరాజు, మాడిశ వెంకటరావు, తాతారావు, గొల్లవిల్లి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: గోమాడ వాసు

గాజువాక: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ 66వ వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు అన్నారు. వార్డులో బుధవారం చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేస్తుందన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు గాజువాక నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా మన్ననలు పొందుతున్న ప్రభుత్వం: కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 88వ వార్డు పరిధి దువ్వాడ సచివాలయాల పరిధిలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు పాల్గొని పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా మన్ననలు పొందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉరుకూటి శ్రీనివారావు, ముమ్మడివరపు రాము, గొలగాని సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా 87వ వార్డు వడ్లపూడి సచివాలయ పరిధితో సామాజిక పింఛన్ల పంపిణీని కార్పొరేటర్ బొండా జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన ముందుకు సాగుతుందన్నారు. కాగా 71వ వార్డు శ్రీరామ్‌నగర్ సచివాలయ పరిధిలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర పరిశీలకుడు పప్పు రాజారావు మాటాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక పథకాలను ప్రవేశపెడుతూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గంధం'ను పరామర్శించిన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే 'పల్లా'



గంధం శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న శ్రీభరత్. చిత్రంలో పల్లా శ్రీనివాసరావు, తదితరులు

పెదగంట్యాడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. శ్రీనివాసరావు తల్లి సరోజని గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా విషాదంలో ఉన్న గంధం శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. తొలుత సరోజని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీభరత్, పల్లా శ్రీనివాసరావును నివాళులర్పించారు.

'సిమెంటు ఫ్యాక్టరీకి అనుమతి ఇవ్వొద్దు'

పెదగంట్యాడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ సమీపాన అంబుజా సిమెంట్స్ గ్రైండింగ్ అండ్ ప్యాకింగ్ యూనిట్‌కు అనుమతి ఇవ్వరాదని, ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్లను కోరుతూ మంగళవారం లేఖలు అందజేశారు. సిమెంట్స్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఈ నెల 8న పీసీబీ అధికారులు చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణను సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.





స్టీల్ ప్లాంటులో తగ్గుతున్న ఉద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగుల సంఖ్య నెల నెలకు తగ్గుముఖం పడు తుంది. గతనెల కంటే ఈ నెల సుమారు 600 మంది ఉద్యోగులు తగ్గారు. గత నెల రెండో వీఆర్ఎస్ ద్వారా దాదాపు 464 మంది ఉద్యోగులు, సాధారణ పదవీ విరమణలు మరో 150 మందివి కలిపి సుమారు ఆరు వందల మందికి పైగా ఉద్యోగులు తగ్గిపోయారు. గత నెల నాటికి ప్లాంటులో 10,073 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా, ఈ నెలలో ఈ సంఖ్య సుమారు 9,400కు చేరింది. గతంలో సుమారు 14 వేల మంది ఉద్యోగులు, మరో 14వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహించేవారు. ప్రస్తుతం ప్లాంటులో 9,400 మంది వరకు ఉద్యోగులు, మరో 8 వేల మంది వరకు కాంట్రాక్టు కార్మికులు విధులు చేపడుతున్నారు.

సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెన ప్రారంభోత్సవం వాయిదా

మల్కాపురం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): డాక్‌యార్డు సర్దార్ వల్లబాయ్ పటేల్ వంతెన ప్రారంభోత్సవాన్ని ఈ నెల 10వ తేదీకి వాయిదా వేశారు. విజయదశమి పర్వదినాన ఈ వంతెనను ప్రారంభించి ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇస్తామని అధికారులు తొలుత ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే వివిధ కారణాల వల్ల ఈ ప్రారంభోత్సవాన్ని వాయిదా వేసినట్టు వారు తెలిపారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన ఈ వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ క్రమంలో దీనిని ఈ ఏడాది జూన్‌కు పూర్తి చేయాలి కానీ వివిధ కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. కాంట్రాక్టర్, పోర్టు అధికారుల నిర్లక్ష్యం వల్లే వంతెన నిర్మాణం ఆలస్యమైందని పలువురు విమర్శిస్తున్నారు.































నేడు మద్యం విక్రయాలు బంద్

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతి నేపథ్యంలో గురువారం మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించినట్టు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 155 మద్యం దుకాణాలకు బుధవారం రాత్రి పది గంటలకు సీల్ వేసి, శుక్రవారం ఉదయం తీస్తామన్నారు. ఎవరైనా గురువారం మద్యం విక్రయిస్తే కేసులు నమోదుచేయడంతో పాటు లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

రేపటినుంచి కొత్త టీచర్లకు శిక్షణ

» ఉమ్మడి జిల్లాలో ఐదుచోట్ల నిర్వహణ

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు ఉమ్మడి జిల్లాలో ఈనెల మూడోతేదీ నుంచి పదోతేదీ వరకు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని మధురవాడ, సబ్బవరం, అరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగలలో శిక్షణ కేంద్రాలు ఎంపికచేశారు. అన్ని యాజమాన్యాల పరిధిలో 1,232 మందికి శిక్షణ ఇచ్చేందుకు రిసోర్స్‌పర్సన్లను నియమించారు. మధురవాడ నుంచి ఐటీ హిల్స్‌కు వెళ్లే దారిలో శ్రీకళాసా ఎడ్యుకేషనల్ ప్రైవేటు లిమిటెడ్‌లో రెండు చోట్ల స్కూల్ అసిస్టెంట్ కేటగిరీ హిందీ, ఇంగ్లీష్, తెలుగు, సోషల్ స్టడీస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు 363మందికి కేటాయించారు. చినముషిడివాడ అమృత నర్సింగ్ కళాశాలలో 198 మంది, సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయంలో 400 మంది, అడ్డతీగలలో 198 మంది ఎస్జీటీలకు శిక్షణ ఇస్తారు. అరకులో హ్యాపీ మోర్నింగ్ రిసార్ట్స్ ను 198 మంది పీజీటీలు, టీజీటీలకు మందికి కేటాయించామని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు విజయభాస్కర్ తెలిపారు. ప్రతిచోటా పురుషులు, మహిళలకు వేర్వేరుగా వసతి ఏర్పాటుచేశామన్నారు.

ఈపీడీసీఎల్‌లో ఉద్యోగోన్నతులు

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏపీఈపీడీసీఎల్‌లో పలువురు ఇంజనీర్లకు చీఫ్ జనరల్ మేనేజర్లుగా ఉద్యోగోన్నతులు లభించాయి. ఎనర్జీకన్జర్వేషన్ అండ్ సోలార్ ఎనర్జీ విభాగానికి ఎల్.దైవప్రసాద్, మెటీరియల్స్ విభాగానికి ఎస్.విజయ్‌ప్రతాప్, కమర్షియల్ విభాగానికి ఎస్.రాజబాబు, సీజీఆర్ఎఫ్ టెక్నికల్ మెంబరుగా బి.సులేఖరాణి బదిలీ అయ్యారు. ఈమేరకు సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఉత్తర్వులు జారీచేశారు.

ఆర్టీసీకి దసరా ప్రయాణికుల తాకిడి

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దసరా ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు రద్దీని సంతరించుకున్నాయి. ఉదయం 9 గంటల డిమాండ్ పెరిగింది. శ్రీకాకుళం, విజయనగరం, రాజమండ్రి, కాకినాడ ప్రాంతాల షెడ్యూల్ సర్వీసుల సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉండడంతో 40 ప్రత్యేక బస్సులు నడిపారు.

జైలు నుంచి విడుదలై మళ్లీ చోరీ

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నేరం చేసి జైలు శిక్ష అనుభవించిన ఓ ప్రబుద్ధుడు విడుదలైన వెంటనే మళ్లీ నేరం చేసి జైలుకు వెళ్లాడు. నమ్మి నరేష్, అలియాస్ అర్జున్ రెడ్డి(26) చోరీ కేసుల్లో జైలుకు వెళ్లాడు. బెయిల్ రావడంతో సెప్టెంబరు 16న బయటకు వచ్చాడు. అదేరోజు ఎంవీపీ కాలనీ తొమ్మిదో సక్టార్ స్వామి రెసిడెన్సీ వద్ద షేక్ ఫర్హాద్‌కు చెందిన బైక్ చోరీ చేశాడు. ఎంవీపీ పోలీసుల విచారణలో నమ్మి నరేష్ నేరం చేసినట్టు తేలింది. దీంతో అతడిని అరెస్టు చేసి, రిమాండుకు పంపించారు. సీఐ చక్రధరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది హరి, ప్రసాద్, జగత్‌కిరణ్, సాయి, రాజేష్ బృందంగా నిందితుడిని పట్టుకున్నారు.

నవంబరు 29, 30 తేదీల్లో భీమిలి ఉత్సవ్

» ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): భీమిలి ఉత్సవ్‌ను నవంబరు 29, 30 తేదీలలో నిర్వహించాలని, పక్కా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. ఎంవీపీ కాలనీలో క్యాంప్ కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, టీడీపీ హయాంలో విశాఖ ఉత్సవ్, భీమిలి ఉత్సవ్ విశేష ప్రాచుర్యం పొందాయన్నారు. వైసీపీ హయాంలో వాటిని నిలిపివేశారన్నారు. ప్రస్తుతం ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రెండు రోజుల ఉత్సవం, కార్యక్రమాలు, బడ్జెట్ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పడవలు, ముగ్గుల పోటీలు, కోలాటాలు నిర్వహించి స్థానికులను భాగస్వాములను చేయాలన్నారు. పూర్తిస్థాయి సన్నద్ధతతో మరోసారి సమావేశానికి రావాలని సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ కళ్యాణి, డీటీఓ మాధవి, డివిజనల్ మేనేజర్ జగదీశ్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పోర్టు చైర్మన్ పోస్టు భర్తీకి చర్యలు

విశాఖపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు చైర్మన్ పోస్టును భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. ఇక్కడి చైర్మన్ అంగముత్తును ముంబై పోర్టు చైర్మన్‌గా నియమించడంతో ఖాళీ ఏర్పడింది. ప్రస్తుతం అంగముత్తుకే విశాఖ పోర్టు అదనపు బాధ్యతలు అప్పగించారు. జాయింట్ సెక్రటరీ కేడర్‌లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు చైర్మన్ పోస్టుకు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదల చేసింది. సంబంధిత శాఖలు/రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సిఫారసు చేయించుకోవాలని, విజిలెన్స్ క్లియరెన్స్ నివేదిక తప్పనిసరని పేర్కొంది.

నేడు అప్పన్న ఆలయంలో శమీ పూజోత్సవం

సింహాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రుల సందర్భంగా అప్పన్న పూదోటలో గురువారం శమీ పూజోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని శ్రీరామ అలంకరణలో మధ్యాహ్నం 3.30 గంటలకు కొండ దిగువకు తీసుకువస్తారు. పూదోటలో ఉత్సవాన్ని నిర్వహించి రాత్రి అశ్వ వాహనంపై మాడవీధుల్లో తిరువీధి నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే స్వామి దర్శనం లభిస్తుందని ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు.